పొగాకు రైతు కుదేలు

- వర్షాలకు దెబ్బతిన్న పంటను పీకేస్తున్న వైనం
- నేడు పొగాకు బోర్డు వద్ద ఆందోళన

నాగులుప్పలపాడు మండలం, ఉప్పుగుండూరులో పీకేస్తున్న పొగ తోటలు, ఇన్‌సెట్‌లో తొలగించిన పొగాకు కుప్ప

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

టంగుటూరు మండలం సూరారెడ్డిపాలేనికి చెందిన ఓ రైతు 20 ఎకరాలలో పొగాకు వేశారు. మాండూస్ తుపాను వల్ల కురిసిన వర్షాలకు పంట అంతా పోయింది. తోటలను పీకేశారు. మళ్లీ నాట్లు వేసేందుకు సన్నాహాల్లో ఉన్నారు. రూ.10 లక్షలకుపైగానే నష్టం వాటిల్లింది. అదే ఆలోచనతో ఇంటిలో కూర్చొన్న ఆయన గుండెపోటుతో ఆస్పత్రిలో చేరాడు.

ప్రస్తుతం పొగాకు రైతుల పరిస్థితి ఇదీ. ఇటీవల కురిసిన వర్షాలకు పొగాకు పంటకు భారీగా నష్టం వాటిల్లింది. నష్టం ఎంతనేదీ అంచనాలు వేయడంలో పొగాకు బోర్డు పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. వ్యవసాయ శాఖ తమ పరిధిలోని పంటలను మాత్రమే ఎన్యూమరేషన్ చేసింది. 69 వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు ప్రభుత్వానికి నివేదిక పంపింది. పొగాకు విషయానికి వచ్చే సరికి పూర్తిగా వదిలేశారు. కేంద్రం స్పందించే పరిస్థితి లేదు. పార్లమెంటులో పొగాకు రైతుల విషయం ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రస్తావించారు. అక్కడ నుంచి ఎలాంటి స్పందనా లేదు.

తోటలను పీకేసిన రైతులు

వర్షాలకు తోటలు భారీగా దెబ్బతిన్నాయి. ఎండిపోయి ఆకులు పండాయి. వడలిపోవడంతో చేసేదేమీలేక నాలుగు రోజులుగా తోటలను పీకి గట్లపై కుప్పేస్తున్నారు. మళ్లీ పొగాకు నాట్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టంగుటూరు, కొండపి, జరుగుమల్లి, ఒంగోలు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు మండలాల్లో సుమారు పది వేల ఎకరాల్లో తోటలను ఇప్పటికే పీకేశారు. ఎకరాకు కనీసం రూ.40 వేలు పెట్టుబడి పెట్టారు. నెల రోజులు తోటలు పెరిగాయి. కొన్ని చోట్ల దిగుబడి కూడా వచ్చింది. క్యూరింగ్ ముమ్మరంగా సాగాల్సిన సమయంలో వర్షాలు నిలువునా ముంచాయి. ఎక్కువ నష్టం నల్లరేగడి నేలల్లోనే జరిగింది. ఎందుకంటే కురిసిన వర్షం భూమిలోకి ఇంకిపోవడం తక్కువ. దీంతో, వర్షాలకు కురిసిన నీరంతా తోటల్లోనే ఉంది. నాలుగు రోజులపాటు తోటలు నీటిలోనే మునిగాయి. వర్షపు నీరు బయటకుపోవడానికి కూడా వీల్లేకుండా కొన్ని గ్రామాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో పొగాకు తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. టంగుటూరు మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లోనూ తోటలను పీకేశారు.

ఎకరాకు రూ.40 వేలకుపైగా నష్టం

జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో పొగాకు సాగైంది. 40 వేల ఎకరాల్లో పొగాకు తోటలకు నష్టం వాటిల్లింది. పూర్తిగా దెబ్బతిని ఎందుకూ పనికిరాకుండా పది వేల ఎకరాలు ఉంది. దీన్నంతా ఇప్పుడు పీకేశారు. దీనికి ఎకరాకు కనీసం రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకూ నష్టం తప్పలేదు. మిగతా ప్రాంతాల్లో తోటలు తిప్పుకున్నాయి. ఆకులు రంగు మారాయి. ఎకరాకు కనీసం రెండు క్వింటాళ్లు దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. నాణ్యత కూడా తగ్గుతుంది. రంగుమారి లోగ్రేడు ఎక్కువగా వచ్చే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రంలో ఈ ఏడాది 142 మిలియన్ కిలోల పొగాకును పండించేందుకు అనుమతి ఇచ్చారు. దీంట్లో సగం కూడా పండుతుందా? అనేదీ అనుమానమే. మరోవైపు కర్ణాటకలో మార్కెట్ బాగా ఉంది. అక్కడ కూడా దిగుబడి తగ్గినందున ధరపై రైతులు ఆశగా ఉన్నారు. కానీ, పంట తగ్గిపోవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి.

కనీస స్పందన లేని పొగాకు బోర్డు

పొగాకు బోర్డును కేంద్రం అజమాయిషీ చేస్తోంది. కానీ, ఏమి జరిగినా బోర్డు స్పందన పెద్దగా ఉండడం లేదు.. ఎంపిలు కేంద్రం దృష్టికి తీసుకుపోయినా పెద్దగా స్పందన కనిపించడం లేదు. పంట పీకేస్తున్నా పట్టడం లేదు. కనీసం ఎంత నష్టం జరిగిందనే అంచనాలు కూడా లేవు. వ్యాపారులకు అనుకూలమైన నిర్ణయాల్లో మాత్రం పొగాకు బోర్డు వేగంగానే స్పందిస్తోంది. వ్యాపారులు సిండికేట్‌గా మారి సీలింగు ధర ఇస్తున్నా పట్టించుకోలేదు.

నేడు బోర్డు కార్యాలయం వద్ద రైతుల ధర్నా

పొగాకు రైతులను ఆదుకోవాలని, నష్టపరిహారాలు ఇవ్వాలని, రుణాలు రీషెడ్యూల్ చేయాలని, బ్యారన్‌కు లక్ష రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్లతో మంగళవారం ఒంగోలులోని పొగాకు బోర్డు కార్యాలయం వద్ద ధర్నాకు రైతు సంఘం, కౌలు రైతు సంఘం పిలుపునిచ్చాయి. బాధిత రైతులు తరలిరావాలని ఆయా సంఘాల నేతలు కోరారు.

మంత్రి సురేష్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

థెరిసమ్మ (ఫైల్)

జార్జి విద్యా సంస్థల చైర్మన్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి చెరుకూరి థెరిసమ్మ (85) ఆదివారం అర్ధరాత్రి మరణించారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాదులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఒక కుమారుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్నారు. మరొక కుమారుడు డాక్టర్ సతీష్, జార్జివిద్యాసంస్థల సెక్రటరీగా ఉన్నారు. పెద్ద అల్లుడు డాక్టర్ తిప్పేస్వామి సత్యసాయి జిల్లా మడకశిర ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. థెరిసమ్మ భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి మార్కాపురంలోని స్వగృహానికి సోమవారం ఉదయం తీసుకువచ్చారు. సాయంకాలం జార్జి ఘాట్ సమీపంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రముఖుల నివాళి

థెరిసమ్మ భౌతికకాయాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, పలువురు సందర్శించి, నివాళులర్పించారు. మంత్రి సురేష్‌ను పరామర్శించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం యర్రగొండపాలెంకు రానున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఎల్ఐసిహెచ్ఎఫ్ఎల్ రుణాలు ప్రియం

న్యూఢిల్లీ : ఎల్ఐసి హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్ఐసిహెచ్ఎఫ్ఎల్) జారీ చేసే గృహ రుణాలపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ రంగం రుణాలపై మరో 35 బేసిస్ పాయింట్లు లేదా 0.35 శాతం పెంచినట్లు పేర్కొంది. దీంతో ఇకపై గృహ రుణాలపై కనీస వడ్డీ రేటు 8.65 శాతం నుంచి ప్రారంభం కానుందని ఆ సంస్థ వెల్లడించింది. సవరించిన రుణ రేట్లు సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది.

ఇటీవల ఆర్‌బిఐ రెపో రేటును పెంచడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. గత వారం హెచ్‌డిఎఫ్‌సి కూడా తన గృహ రుణాలపై 35 బేసిస్ పాయింట్లు పెంచింది.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి - గణపవరం (ఏలూరు జిల్లా)

ధాన్యం కొనుగోలులో ఆలసత్వంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా గణపవరం మండలం పిప్పరలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిప్పరకు చెందిన వట్టిపోలు కొండబాబు, వీరవల్లి దానయ్య సాగుచేసిన 11 ఎకరాల్లోని ధాన్యం 20 రోజులుగా కళ్లాలోనే ఉండిపోయిందని, గోనె సంచులు ఇవ్వాలని అధికారుల చుట్టూ తిరుగున్నా ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇదే సమస్య మండలం వ్యాప్తంగా ఉందన్నారు. మరోవైపు నాట్లు వేసేందుకు సమయం మించిపోతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఆరుదలకు వచ్చిన ధాన్యం కూడా అధికారులు కొనుగోలు చేయకపోవడం దారుణమన్నారు. తరుగు పేరుతో మద్దతు ధరలో కోత పెట్టడం తగదన్నారు. రైతులకు సరిపడ సంచులు ఇవ్వాలని, ధాన్యం రవాణాకు లారీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

దళిత కుటుంబంపై దాడి హేయం

- నిందితులను తక్షణం అరెస్టు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం మండల పరిధిలోని సోమలదొడ్డి పంచాయతీ, నవయుగ కాలనీలో నివాసముంటున్న దళిత కుటుంబంపై దాడి చేయడం అత్యంత హేయమని దళిత, గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురం డిఎస్‌పి కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఒ నల్లప్ప మాట్లాడుతూ దళితుడు వన్నూరు స్వామి ఆయన భార్య, పిల్లలపై రాజు 30 మంది అనుచరులతో కలిసి కర్రలు, రాళ్లతో విచక్షణా రహితంగా దాడి చేశారన్నారు. మహిళ అని చూడకుండా చీర విప్పి, జుట్టు పట్టుకుని దాడి చేయడం సభ్యసమాజం అసహ్యించుకునే చర్యని అని పేర్కొన్నారు.

రూ.9.2 కోట్ల గంజాయి దగ్ధం

ప్రజాశక్తి- మధురవాడ, విశాఖ

విశాఖలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పట్టుబడిన రూ.9.2 కోట్ల విలువైన గంజాయిని పోలీసులు సోమవారం దగ్ధం చేశారు. దీనిపై విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 518 కేసుల్లో పట్టుబడిన 21,961 కిలోల గంజాయి, 23 కిలోల అసిస్ ఆయిల్, 960 గ్రామాల చాకేల్ట్‌ను కోర్టు అనుమతితో కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో దహనం చేశామని చెప్పారు. గతంలో పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి వచ్చేదని, ప్రస్తుతం ఒడిశా రాష్ట్రంలోని కోరాపుట్ తదితర ప్రాంతాల నుంచి విశాఖకు గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. ఇక్కడి నుంచి ఢిల్లీ, కేరళ, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాలకు చేరవేస్తున్నారని చెప్పారు. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా జరిగితే 14500 నంబర్‌కు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని శ్రీకాం త్‌రెడ్డి తెలిపారు. డబ్బుకు ఆశపడి గంజాయి అక్రమ రవాణాకు దిగవద్దని కోరారు.

చెత్త పన్ను రద్దు చేయాలి

- విశాఖ, మంగళగిరిలో నిరసనలు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా, విశాఖ)

చెత్త పన్ను రద్దు చేయాలని, ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గుంటూరు మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద, విశాఖ నగరంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసనలు కార్యక్రమాలు జరిగాయి. మంగళగిరి వివిఎంసిలోని స్పందన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, టిడిపి ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. మంగళగిరి పట్టణంలో ఎన్నడూ లేని విధంగా ఇంటి పన్నులు పెంచారని విమర్శించారు. నీటి కుళాయిలకు మీటర్లు పెట్టే ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నెలకు రూ.60 అంటున్నారని, ఆ తర్వాత రూ.300 చొప్పున వసూలు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త పన్ను వసూలు కోసం వలంటీర్లను అధికారులు బెదిరిస్తున్నారని, దీంతో వలంటీర్లు ఇంటింటి తిరిగి చెత్త పన్ను చెల్లించకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని ప్రజలను హెచ్చరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పక్రియను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, టిడిపి నాయకులు షేక్ హుస్సేన్, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. చెత్తపన్ను రద్దు చేయాలని కాంగ్రెస్, సిపిఐఎంఎల్ నాయకులు స్పందనలో వినతి పత్రం ఇచ్చారు.

విశాఖలో

వార్వా, నివాస్ ఆధ్వర్యాన నిరసన

చెత్త సేకరణ ఛార్జీల చెల్లింపునకు ప్రజలపైనా, శానిటరీ సిబ్బందిపైనా ఒత్తిడి చేయరాదని వార్వా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ ప్రకాశరావు, బిబి గణేష్, నివాస్ అధ్యక్ష, కార్యదర్శులు బి.గురప్ప, పిట్టా నారాయణమూర్తి కోరారు. విశాఖలో జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆస్తి పన్ను పెంపు, చెత్త సేకరణ ఛార్జీల, ఇంపాక్ట్ ఫీజులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. చెత్త సేకరణ చార్జీలు ఆస్తి పన్నులో భాగమన్నారు. చెత్త సేకరణ పన్నును వ్యతిరేకిస్తూ తాము హైకోర్టులో వేసిన కేసు విచారణలో ఉందని తెలిపారు. అధికారుల ఒత్తిడి వల్ల మరణించిన నాలుగవ జోన్ సచివాలయ శానిటరీ కార్యదర్శి బాకూరి చంద్రమోహన్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. చెత్త వసూలు అంశంపై చిరుద్యోగులు నలిగిపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్వా, నివాస్ సంఘాల నాయకులు కె కిరీటం, బి త్రినాథస్వామి, జి నాయుడుబాబు, కెవి రమణమూర్తి, కె సత్యవతి పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శనగా జివిఎంసి కార్యాలయానికి వెళ్లి, స్పందనలో మేయర్ హరి వెంకట కుమారికి వినతి పత్రం అందజేశారు.

మైలవరం జలాశయంలో దూకి దంపతుల ఆత్మహత్య

- అనాథలైన ఇద్దరు చిన్నారులు

ప్రజాశక్తి - మైలవరం (కడప జిల్లా)

ఇద్దరు బిడ్డలను కట్టపై వదిలి భార్యాభర్తలు జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన సోమవారం కడప జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా మైలవరం మండల పరిధిలోని వేపరాల గ్రామానికి చెందిన పల్లా గోవర్ధన్ (34)కు పక్క గ్రామమైన దొమ్మర నంద్యాలకు చెందిన వరలక్ష్మి (32)కి ఐదేళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమారులు నాలుగేళ్ల వైష్ణవ శ్రీసాయి, ఒకటిన్నర సంవత్సరాల హిమకర శ్రీసాయి ఉన్నారు. గోవర్ధన్ కడప నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం మైలవరం కట్టపై పిల్లలను వదిలి జలాశయంలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. తల్లిదండ్రులు నీటిలో దూకడంతో ఏమి చేయాలో పాలుపోని చిన్నారులిద్దరూ ఏడుస్తూ స్థానికులకు కనిపించారు. వారు విషయాన్ని పోలీసులకు చేరవేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దంపతుల కోసం గజ ఈతగాళ్లతో వెతికించి మృతదేహాలను వెలికి తీయించారు. విషయం తెలుసుకున్న గోవర్ధన్ తల్లి లక్ష్మిదేవి సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. నాలుగు రోజుల క్రితమే గోవర్ధన్ వేపరాలకు వచ్చారని ఆమె చెప్పారు. తన ఆరోగ్యం సరిగా లేదని, బతకాలని కూడా లేదని గోవర్ధన్ ఈ సందర్భంగా చెప్పాడని ఆమె తెలిపారు. భార్యబిడ్డలతో కలిసి గుడికి వెళ్తున్నాని చెప్పి ఇక్కడకి వచ్చి ప్రాణాలు తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ దూత్ అరెస్ట్

- కొచ్చర్ దంపతులకు కస్టడీ కొనసాగింపు..!
- సిబిఐ కోర్టును కోరిన అధికారులు

ముంబయి : క్విడ్‌ప్రోకో, మానిలాండరింగ్ కేసుల్లో నిందితులుగా ఉన్న చందా కొచ్చర్, దీపక్ కొచ్చర్, వీడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ దూత్‌లకు ఉచ్చు బిగుస్తోంది. సోమవారం దూత్‌ను సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. వీడియోకాన్ - ఐసిఐసిఐ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో ఇప్పటికే కొచ్చర్ దంపతులను కస్టడీకి తీసుకోగా.. మూడు రోజుల విచారణ ముగిసింది. వేణుగోపాల్ అరెస్ట్ నేపథ్యంలో మరింత సమగ్రమైన విచారణకు వీలుగా కొచ్చర్ దంపతులు సహా దూత్‌ను మరో మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టును కోరారు. ముగ్గురిని కలిపి ఒకేసారి విచారిస్తే కేసు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కోర్టుకు సిబిఐ అధికారులు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంగళవారం (నేడు) నిర్ణయం ప్రకటిస్తామని కోర్టు తెలిపింది. చందాకొచ్చర్ ఐసిఐసిఐ బ్యాంక్ సిఇఒగా ఉన్న కాలంలో వీడియోకాన్ కంపెనీ రూ.3200 కోట్లకుపైగా రుణం తీసుకుంది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, ఆర్‌బిఐ మార్గదర్శకాలు, బ్యాంక్ రుణ విధానాన్ని ఉల్లంఘించి ఐసిఐసిఐ బ్యాంక్ ఈ అప్పు ఇచ్చింది. దీంతో 2012లో దీపక్ కొచ్చర్ కంపెనీకి రూ.64 కోట్ల సొమ్మును వీడియోకాన్ ముట్టజెప్పింది. వీడియోకాన్ పలు బ్యాంక్‌లకు రూ.40వేల కోట్లు ఎగ్గొట్టింది..

బిజెపి అంటే బాబు, జగన్, పవన్

- పిసిసి అధ్యక్షులు రుద్రరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని, వీరు ముగ్గురూ బిజెపికి తొత్తులుగా మారి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విమర్శించారు. శ్రీకాకుళం నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదా, రైల్వేజోన్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధుల కేటాయింపు వంటి విభజన హామీలను జగన్ సాధించుకోలేకపోతున్నారని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విభజన హామీలను అమలు చేస్తామని హామీనిచ్చారు. మోడీ, అమిత్‌షా ద్వయం ఈస్టిండియా వారసులుగా ఉన్న అదానీ, అంబానీలకు ప్రభుత్వరంగ సంస్థలను కట్టబెడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో పొత్తులపై పార్టీ వర్కింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర మొదటి విడత జనవరి 26న జమ్మూ కాశ్మీర్‌లో ముగుస్తుందని తెలిపారు. అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ICICI Home Finance | **కార్పొరేట్ ఆఫీసు:** ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్ సి టవర్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
శాఖ కార్యాలయం: ఉత్తరం వైపు, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ 36, 2వ బ్లాక్, 76-1-4, లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఎపి-533103.

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	రాజపురోహిత్ నర్పట్ సింగ్ (రుణగ్రహీత) కైలాస్ దేవి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHDSK00001313736	డో.నం.16-1-1/1ఎ, ఆర్.ఎస్.నం.30/2, టి.పి.నం.92/40-41, ప్లాట్ నం.10, వార్డు నం.10, పేపర్ మిల్లు ఎదురు, శ్రీరాంనగర్, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్, తూర్పు గోదావరి జిల్లా, పిన్‌కోడ్-533537	Rs. 86,25,076/- 16th Dec, 2022	Rs. 68,13, 930/- / Rs. 6,81, 393/-	10th Jan, 2023 11:00 AM-03:00 PM	12th Jan, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ అక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 11 జనవరి, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఉత్తరం వైపు, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ 36, 2వ బ్లాక్, 76-1-4, లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఎపి-533103 లేదా 11 జనవరి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఉత్తరం వైపు, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ 36, 2వ బ్లాక్, 76-1-4, లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఎపి-533103 లేదా 11 జనవరి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-అక్షన్" పేరిట ఏదైనా జాతీయ/ షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి తూర్పు గోదావరి వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణాత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..
తేది: 27 డిసెంబర్, 2022, ప్రదేశం: తూర్పు గోదావరి.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: నం.2, డేర్ హౌస్, 1వ అంతస్తు, ఎన్ ఎస్ సీ బోస్ రోడ్, చెన్నై-600001.

ఇ-వేలం విక్రయ నోటీసు (ఇ-బిడ్డింగ్ అమ్మకం ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.
దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) కాలమ్ (సి)లో దిగువ వివరించిన స్థిరాస్తు(లు) తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన కాలమ్ (ఎ)లో చూచించబడినవి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు వసూలు చేయబడింది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా కాలమ్ (డి)లో వివరించిన విధంగా నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్